పత్రికాప్రకటన                                                    కాకినాడ డిసెంబరు 28, 2019.

క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్య అభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని రెవిన్యూ ఉద్యోగులు ఈ క్రీడల్లో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని అమరావతి రెవిన్యూ శాఖ భూపరిపాలన చీఫ్ కమీషనర్ నీరబ్ కుమార్ ప్రసాద్ తెలిపారు. శనివారంనాడు కాకినాడ క్రీడా మైదానంలో రెవిన్యూ శాఖ ఏర్పాటు చేసిన 9వ రెవిన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవాల్లో చీఫ్ కమీషనర్ ముఖ్యఅతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం కలక్టరేట్ యూనిట్ 7 డివిజన్ల ఉద్యోగులు మార్చ్‌పాస్ట్ చేసి క్రీడా వందన చేసారు. ఈ సందర్భంగా సిసిఎల్ ఏ నీరన్ కుమార్ ప్రసాద్ మాట్లాడుతూ రెవిన్యూ ఉద్యోగులు పని వత్తిడితో శ్రమ పడిపని చేస్తారని, వారి వత్తిడి తగ్గించడానికి ఈ మూడు రోజులు ఏర్పాటు చేసిన క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని ఉపశమనం పొందాలన్నారు. ఉద్యోగులు చేసిన మార్చ్ పాస్ట్ ఎంతో క్రమ శిక్షణ, నిబద్ధతతో చేసారని పోలీస్ మార్చ్ పాస్ట్ కు తీసిపోకుండ చక్కగా చేసారన్నారు. వారు ఆడే క్రీడలు శారీరక వ్యాయామంనకు అదే విధంగా మానసిక వత్తిడి తగ్గించడానికి ఉపయోగపడతాయని వాటిని వారు వినియోగించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పధకాల అమలుకు ఉద్యోగులు ఎంతో చక్కగా పని చేస్తున్నారని, ఈ సమయంలో ఏర్పాటు చేసిన ఈ క్రీడల పోటీలు వినియోగించుకోని విజయవంతం చేయాలన్నారు. మార్చి నెలలో అమలు చేసే అందరికి ఇళ్లు పధకంనకు భూసేకరణ, లేఅవుట్ లు చేసే పనివుందని దానిని కూడా విదయవంతం చేయడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలక్టరు డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో అత్యంత ప్రాముఖ్యతగల శాఖరెవిన్యూ శాఖని పని వత్తిడిలు చాలా ఎక్కువని, వాటిని అధిగమించడానికి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు మూడు రోజుల పాటు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో జిల్లాను ప్రధమ స్థానంలో నిలపడానికి రెవిన్యూ ఉద్యోగులు పని చేస్తారని తెలిపారు. వీరందరు క్రీడల్లో పాల్గొని ఉత్సాహంగా ఉండాలని, 2020 సంవత్సరంలో జరిగే క్రీడలు వరకు ఇదే ఉత్సహం, పట్టుదల తో పని చేయాలన్నారు. ముఖ్యంగా మహిళలు ఇంటిలో అవసరాలు తీరుస్తూ, ఉద్యోగ విధులు నిర్వహిస్తూ, క్రీడల్లో పాల్గొని విజయానికి కృషి చేస్తున్న తీరు అభినందనీయమని కలక్టరు కొనియాడారు. తొలుత సిసిఎల్ఎ, కలక్టరు, జెసిలు పావురాలు, బెలూన్లు గాలిల్లోకి ఎగురవేసి క్రీడలు ప్రారంభించారు. అనంతరం క్రీడా జ్యోతిని వెలిగించారు. నవరత్నాలు క్యాలండరును ఆవిష్కరించారు. చివరగా జెఎసి రాష్ట్ర చైర్మన్ వి.ఎస్.దివాకర్ వందన సమర్పణ చేసారు. ఈ మార్చ్ పాస్ట్‌లో రాజమహేంద్రవరంకు మొదటి బహుమతిరాగా కలక్టరేట్ టీంకు ద్వితీయ బహుమతి రాగా వారికి మెమోంటోలు అందజేసారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలక్టరు జి.లక్ష్మీశ, జెసి-2జి.రాజకుమారి, డిఆర్ఓ సిహెచ్.సత్తిబాబు రాజమహేంద్రవరం, రంపచోడవరం సబ్ కలక్టర్లు మహేశ్‌కుమార్, ప్రవీణ్ ఆదిత్య, ఆర్‌డిఓ లు అమలాపురం భవానీ ప్రసాద్, రామచంద్రపురం గణేష్ కుమార్, పెద్దాపురం ఎస్.మల్లిబాబు, కాకినాడ ఎజి.చిన్నికృష్ణ, ఎటపాక ఎ.వెంకటరమణ, తాహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)